కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 04 ఫిబ్రవరి 2024 10పేజీలు

## సదరం సర్టిఫికేట్ల జారీలో సమస్యలు లేకుండా చూడాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



(వివరాలు 2లో)

## రాబోయే వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక అమలు చేయాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

- గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దండి
- ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు పారిశుధ్య డ్రైవ్



సూర్య కరీంనగర్ ప్రతినిధి

రాబోయే వేసవికాలంలో గ్రామాలలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ప్రత్యేక అధికారులచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణపై పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్ ల పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారులు ప్రత్యేక అధికారిగా నియమించామని మంత్రి అన్నారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామం పై సంపూర్ణ బాధ్యత హక్కులు ఉంటాయని, ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని, గ్రామ పంచాయతీ విధులను సమర్థవంతంగా వినియోగించి ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని మంత్రి (మిగతా 2లో)



## సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ పై నెగ్గిన అవిశ్వాసం

- పదవి కోల్పోయిన బిఆర్ఎస్ చైర్ పర్సన్ ముత్యం సునీత




సూర్య - సుల్తానాబాద్

బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీతపై కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. చైర్ పర్సన్ సునీత భర్త రమేష్ ఒంటెద్దు పోకడలతో విసుగు చెందిన కౌన్సిలర్లు శనివారం తమ పంతం నెగ్గించుకున్నారు. దీంతో గత కొద్దిరోజులుగా సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత పదవి పోతుందా..లేదా అనే ఉత్కంఠకు తెరపడింది. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్ శనివారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ ముత్యం సునీత పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, 12 మంది కౌన్సిలర్లు (మిగతా 2లో)



## పది...లో ప్రథమ స్థానమే లక్ష్యం...!!

- మెరుగైన ఫలితాల కోసం పర్యవేక్షణాధికారుల కృషి
- జిల్లాలో 4520 మంది ప్రత్యేక తరగతులకు హాజరు
- అల్పాహారం కోసం ఎదురుచూపులు

సూర్య కాల్వ శ్రీరాంపూర్



మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యంగా పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు లకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రణాళిక, పట్టుదల, ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం విద్యార్థులు పట్టుదలతో చదువుతూ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఉత్తమ ఫలితాలను సాధించే విధంగా మండల తాహాసిల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన్ చారి, ఎం పి ఓ గోవర్ధన్ లను ప్రత్యేక పర్యవేక్షణ అధికారులుగా కలెక్టర్ నియమించారు. వారి సమక్షంలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సందేహాలను అడిగి నివృత్తి చేసుకుంటు ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు. ప్రతిరోజు విద్యార్థులు (మిగతా 2లో)

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహణ

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- ఫిబ్రవరి 14 నుండి 21 వరకు సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు
- బ్రహ్మోత్సవాలు విజయవంతానికి అందరూ సహకరించాలి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా,అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఉదయం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫిబ్రవరి 14 నుండి 21 వరకు జరిగే శ్రీ లక్ష్మీ, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, నిర్వాహకులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ మార్కెట్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించనున్న స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలను

# రాబోయే వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక అమలు చేయాలి

(మొదటి పేజి తరువాయి)

సూచించారు. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రజలను యువతను మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దంలా తయారు చేయాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామాలలో మధ్యం, గంజాయి వంటే మత్తు పదార్థాలకు అలవాటు పడితే వచ్చే నష్టాలపై ప్రజల కు అవగాహన సైతం కల్పించాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చివరి రోజున గ్రామసభ నిర్వహించాలని పారిశుద్ధ కార్మికులకు సన్మానించాలని మంత్రి సూచించారు .ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు రోడ్లు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలందరిని భాగస్వామి చేస్తూ అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో నిర్వహించే జాతరలో ప్లాస్టిక్ వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అధికారులు త్రాగునీటి సరఫరా పై దృష్టి సారించాలని, మిషన్ భగీరథ కార్యక్రమం కింద ప్రతి గ్రామానికి త్రాగునీరు బల్క్ సరఫరా జరుగుతుందని, గ్రామంలో అంతర్గత సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీకే అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్రాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కోటి రూపాయలు నిధులు కేటాయించిందని మంత్రి అన్నారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేలా మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని, అందుబాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అధిక మొత్తంలో కూలీలకు పని దొరికేలా చూడాలని, వర్కింగ్ సైట్ లో ఉపాధి కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయతీరాజ్ చట్టం, గ్రామపం చాయతీ వీధి నిర్వహణ విధానాలు వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో త్రాగునీటి కనెక్షన్లపై సర్వే నిర్వహించి, ఇంకా నల్లా కనెక్షన్ లేని ఇండ్లు గుర్తించాలని అన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని, అవసరమైన చోట నీటి లీకేజీ మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు.గ్రామంలో అంతర్గత నీటి సరఫరా, నూతన నల్ల కనెక్షన్ పనుల ప్రతిపాదనలు తయారుచేసి జల్ జీవన్ మీషిన్ ద్వారా నిధులు పొందాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులు ఎన్నికల కంటే ముందే గ్రౌండ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం గురుకులాలు పాఠశాలల్లో చర్య విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫాం లు స్వయం ఉపాధి మహిళా సంఘాల ద్వారా కుట్టించాలని ప్రభుత్వం భావిస్తుందని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అనుసరించాల్సి విధానం పై ప్రణాళిక రూపొందించి సమర్పించాలని అన్నారు. పంచాయతీలో తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి ఉండే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జడ్పి సిఈఓ పవన్ కమార్, డిఆర్డిఓ శ్రీలత, డిపిఓ వీరబుచ్చయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పది..లో ప్రథమ స్థానమే లక్ష్యం..!!

ఉదయము నాలుగున్నర గంటలకే లేచి చదువుకునే విధంగా వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు ఫోన్ చేస్తున్నారు. కానీ ఖాళీ కడుపుతో ప్రత్యేక తరగతులకు హాజరు కావడంతో పాఠాలు అర్థం కావడం లేదని విద్యార్థులు పేర్కొంటున్నారు. గత ప్రభుత్వం దసరా సెలవు లకు ముందు ప్రారంభించిన సీఎం అల్పాహార పథకం ఎక్కడ అమలు కావడం లేదు. జిల్లా అధికా రులు స్పందించి అల్పాహారం కోసం నిధులు మంజూరు చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశముంది.

**ఉపాధ్యాయుల ప్రోత్సాహం.**

నవంబరు నెలలో ప్రారంభమైన ప్రత్యేక తరగతు లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుం టున్నా రు. మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళి కలు రూపొందించుకొని కష్టపడి చదు వుతున్నా రు. ఉత్తీర్ణతలో జిల్లాస్థాయిలో తమ పాఠ శాలలు ముందంజలో నిలిచేలా ఉపాధ్యా యులు విద్యార్థు లకు ప్రోత్సాహం, సహకార మంది స్తున్నారు. పరీక్షల్లో పాటించాల్సిన మెలకువలపై అవగాహన కల్పిస్తున్నారు.

**జిల్లాలో 4590 మంది విద్యార్థులు.**

పెద్దపల్లి జిల్లాలో సుమారు 4590 మంది పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో జిల్లా పరిషత్ పాఠశాలలు 104, కస్తూర్బా పాఠశాలలు 7, సాంఘిక సంక్షేమ గురుకులాలు 7, ఆదర్శ పాఠశాలలు 7, మైనార్టీ పాఠశాల 1 ఉన్నవి. ఈ పాఠశాలల్లో సుమారు 4590 మంది పదవ తరగతి విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఉపాధ్యాయులు ఏ గ్రేడ్, బి గ్రేడ్, సి గ్రేడ్ ఇలా మూడు విభాగాలుగా విద్యార్థులను విభజించి వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో శ్రద్ధ తీసుకొని సన్నద్ధం చేస్తున్నారు.

**ఖాళీ కడుపులతోనే తరగతులకు..!**

ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు, సాయంత్రం 4:45 గంటల నుండి 5:45 వరకు నిర్వహించే సమయంలో రోజు రెండు గంటలు ప్రత్యేక తరగతులకు విద్యార్థులు ఖాళీ కడుపులతోనే హాజరవుతున్నారు. వారికి విద్యా శాఖ అందించే సీఎం అల్పార పథకం లో టీ, బిస్కెట్లు ఇతర అల్పాహారం పంపిణీ చేయకపోవడంతో విద్యార్థులు మంచినీరు తాగి సరిపెట్టుకోవాల్సి వస్తోంది. గతంలో పలు పాఠశాలల్లో దాతలు సహకారంతో ఉదయం అల్పాహారం, సాయంత్రం టీ, బిస్కెట్లు అందించేవారు. ఈ ఏడాది దాతలు ముందుకు రాకపోవడంతో విద్యార్థులు ఆకలితోనే తరగతు లకు హాజరవుతున్నారు. అయితే దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఆర్టీసీ, ప్రైవేటు వాహనా ల్లో వస్తున్నారు. బస్సులు సమయానికి రాకపో వడంతో ప్రత్యేక తరగతులకు సమయానికి హాజరు కాలేకపోతున్నారు. ఆలస్యం కావడంతో ఖాళీ కడుపుతో ఇబ్బందులు పడుతున్నారు. దాతలు ముందుకు వచ్చి అల్పాహారం అందిస్తే విద్యార్థులు కాస్త ఉపశమనం పొంది సబ్జెక్టులపై దృష్టి సారించేందుకు అవకాశం ఉంటుందని విద్యార్థులు, ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**అల్పాహారం అందిస్తేనే ప్రయోజనం.**

ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ శాతం మంది విద్యార్థులు పేదలే ఉంటున్నారు దూరప్రాంతాల నుంచి ఉదయాన్నే పాఠశాలకు చేరుకోవలసి ఉంటుంది ఆ సమయంలో ఇళ్ళల్లో వంటకాక ఏమి తినకుండానే వస్తున్నారు. దీంతో ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టులపై ఏకాగ్రత కుదరడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం భోజనం వరకు ఆకలితోటే పాఠాలు వింటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ స్పందించి అల్పాహారం ఏర్పాటు కోసం నిధులు వెంటనే మంజూరు చేస్తేనే ప్రయోజనం పొందే అవకాశం ఉంది.

**-సందేహాలను నివృత్తి చేసుకుంటున్నాం..**

**-రెడ్డి శ్రీవిద్య, పదవ తరగతి.**



పదవ తరగతి ప్రారంభం నుంచే ఇంటి వద్ద ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం చదువుతుండడంతో అనేక సందేహాలు వస్తున్నాయి. పాఠశాలకు వెళ్లాక సంబంధిత ఉపాధ్యాయులను అడిగి సందేహాలను నివృత్తి చేసుకుంటున్నాము. దీంతో ప్రతి విషయం సులభంగా అర్థమవుతోంది. ప్రత్యేక తరగతులు మేలు చేస్తున్నాయి. గతంలో మా పాఠశాల టాపర్లుగా నిలిచిన వారి అనుభవాలను తెలుసుకొని చక్కగా చదువుతున్నాం. ఉత్తమ ఫలితాలు సాధిస్తామనే నమ్మకం ఉంది.



**ప్రణాళికతో చదువుతున్నాం**

**-రేకుల జయవర్ధన్, పదవ తరగతి**



వార్షిక పరీక్షలకు సమయం సమీపిస్తున్నందున ఉపాధ్యాయుల ప్రణాళికతో పాటు ఏఏ అంశాలను ఎలా చదవాలి? ఎప్పుడు చదవాలనే దానిపై పక్కా ప్రణాళిక ఏర్పాటు చేసుకున్నాం. అదే తరహాలో సన్నద్ధమవుతున్నాం. ప్రత్యేక తరగతుల్లో నిర్వహించే స్లిప్ టెస్టులతో మాకు పరీక్షలపై ఆసక్తి పెరిగింది. ఉపాధ్యాయుల సూచనలు, గతేడాది ర్యాంకర్ల అనుభవాలు, విషయ నిపుణుల సలహాలను తీసుకుంటున్నాం. మంచి భరోసా కలుగుతోంది.

**అల్పాహారం అందిస్తాం.**

**- ఆరేపల్లి రాజయ్య ఎంఈఓ.**



విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతి విద్యార్థికి రూ 10 చొప్పున నిధులు మంజూరు చేశారు రెండు మూడు రోజుల్లో పాఠశాలల ఖాతాల్లో ఇవి జమ కానున్నాయి. వీటితో అల్పాహారం అందిస్తాము. గతంలో కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఎంతగానో శ్రమిస్తున్నారు. ప్రత్యేక తరగతుల్లో పాఠ్యాంశాలతో పాటు ప్రశ్నపత్రాల శైలిని విద్యార్థులకు వివరించి వారిలో పరీక్షలపై భయాన్ని తొలగిస్తున్నారు. మంచి మార్కులు ఎలా సాధించవచ్చో, ఉత్తీర్ణతకు కావాల్సిన పద్ధతులపై అవగా హనకల్పిస్తున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది మంచి ఫలితాలు సాధిస్తామని ఆశిస్తున్నాం.

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహణ

(మొదటి పేజి తరువాయి)

ఘనంగా అత్యంత పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ఇంటికి బ్రహ్మోత్సవాల వేడుకల ఆహ్వానం పత్రిక అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలకు తావు లేకుండా సజావుగా బ్రహ్మోత్సవాలు జరగాలన్నారు. జాతర కొరకు తాను 5 లక్షల విరాళం అందించానని, తనలాగే శ్రీవారి జాతర కొరకు భక్తులు సమర్పించే విరాళాలు, కానుకలకు సంబంధించిన పూర్తి వివరాలను మరియు బ్రహ్మోత్సవాలకు జరిగే ఖర్చు వివరాలను కచ్చితంగా, పకడ్బందీగా రికార్డులలో నమోదు చేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాలలో ఆయా శాఖల అధికారులు వారి ద్వారా చేపట్టాల్సిన కార్యక్ర మాలను ముందుగానే సమీక్షించుకోవాలని, స్వామి వారి సేవకు వచ్చే వారికి ఏకరూప దుస్తులు, ఐడి కార్డులను ఇవ్వడంతో పాటు, ఖచ్చితమైన టైం, స్థలం ప్రకారం వారికి విధులను కేటాయించాలని తెలిపారు. 14వ తేదీ నాటి అధ్యయనోత్సవం నుండి 21 నాటి శోభాయాత్ర వరకు ఎక్కడా ఎటువంటి అవాంతరాలు తలెత్తకూడదని, సానిటేషన్ ఇబ్బందులు తలెత్త కుండా మున్సిపల్ శాఖ ద్వారా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి వన్ టౌన్, బస్ స్టాండ్ మీదుగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి తిరిగి దేవస్థానానికి వరకు దాదాపు కిలో మీటర్ దూరం వరకు నిర్వహించే శోభాయాత్రలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, సానిటేషన్, తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, బ్రహ్మోత్సవాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, ఖచ్చితమైన ప్రోటోకాల్ ను పాటించాలని సూచించారు. బ్రహ్మోత్సవాల మరుసటి రోజు నుండి ప్రారంభం కానున్న సమ్మక్క – సారలమ్మ జాతర కొరకు తాత్కాలికమైన ఏర్పాట్లు కాకుండా శాశ్వత ఏర్పాట్లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మంత్రి అంతకుముందు మార్కెట్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ 5 లక్షల రూపాయలను విరాళంగా అందించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని ఇప్పుడు నిర్వహించనున్న కార్యక్రమాలు ప్రణాళికను రూపొందించాలని, దేవాదాయ శాఖ ద్వారా బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రతి రికార్డులను నిర్వహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్, డిఎఫ్ఓ బాలామణి, ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, ఎలక్ట్రిసిటీ ఎస్. ఈ గంగాధర్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టౌన్ ఎసిపి నరేందర్, జిల్లా పశు వైద్య, పర్సనల్ వర్ధక శాఖ అధికారి డాక్టర్ నరేందర్, వ్యవస్థాపక ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ పై నెగ్గిన అవిశ్వాసం

(మొదటి పేజి తరువాయి)

అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి చెందిన వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత, కౌన్సిలర్లు చింతల సునీత, నిషాద్ ఖాథున్, దున్నపోతుల రాజయ్య, ఉట్ల వరప్రదీప్ లతో పాటు బిఆర్ఎస్ కౌన్సిలర్లు గాజుల లక్ష్మి, పసిడ్ల మమత, అనుమాల అరుణ, గొట్టం లక్ష్మి, కుకట్ల గోపి, రేవల్లి తిరుపతి, గుర్రాల శ్రీనివాస్ లు అవిశ్వాసంపై చేతులు ఎత్తి మద్దతు తెలిపారు. తదుపరి నూతన చైర్పర్సన్ ఎన్నుకునేంతవరకు ప్రస్తుత వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ ఇంచార్జిగా వ్యవహరిస్తారని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మేనేజర్ అలీం, నాంపల్లి విజయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# సదరం సర్టిఫికేట్ల జారీలో సమస్యలు లేకుండా చూడాలి

**- సదరం క్యాంపును వీడియో రికార్డు చేయించాలి**

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వికలాంగుల వైకల్యాన్ని వైద్యుల ద్వారా నిర్ధారించే ప్రామాణిక పత్రం సదరం జారీలో సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ అద్వర్యంలో నిర్వహించిన కమిటి సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, వికలాంగుల పెన్షన్ తో పాటు పలు రాయితీల అమలు ప్రామాణికంగా నిలిచే సదరం సర్టిఫికేట్ల జారీలో వికలాంగులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. స్లాట్ బుకింగ్ కొరకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కన్న ఎక్కువ వసూలు చేసే కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. వికాలంగులకు సర్టిఫికేట్ల జారీలో అలస్యం కాకుండా చూడాలని అన్నారు. వికలాంగులకు జారీ చేసే సర్టిఫికేట్లు, పథకాలలో ఎవైన సమస్యలు ఉన్న, అనర్హులను గుర్తించిన వాటి గురించి రాత పూర్వకంగా వ్రాసి ఇవ్వాలని సూచించారు. జిల్లాలో వికాలాం గులను గౌరవించుకుంటు గణతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వ శాఖలలోని వివిద హోదాలలో పనిచేసే ఉద్యోగులందరిని సత్కరించు కోవడం జరిగిందని పేర్కొన్నారు. వికలాంగుల కొరకు ప్రత్యేకంగా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో మద్యాహ్నం 1.00 గంటల నుండి 2.00 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వికలాంగులపై జరిగే దాడులపై సరైన న్యాయం జరిగేలా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లకు తగిన ఆదేశాలను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విదంగా వికలాంగుల కొరకు జిల్లా సెంట్రల్ లైబ్రరిలో ప్రత్యేక గదిని ఏర్పాటు చేయడానికి ప్రణాళికను రూపొందించాలని, వాటి కొరకు అవసరమైన పుస్తకాలు ఉన్నట్లయితే వాటిని అందించాలని కమిటి సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సరస్వతి, జిల్లా వైద్యాధికారి కె. దళిత దేవి, ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీరారెడ్డి,డిఆర్డిఓ శ్రీలత, జడ్పి సిఈఓ పవన్ కమార్, ఎల్డియం ఆంజనేయులు, పిడి మెప్మా రవీందర్, సి ఐ సరిలాల్,కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# సాంకేతికతను మంచి ప్రయోజనాలకు వినియోగించాలి

**- ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సాంకేతికతను మంచి ప్రయోజనాలకు వినియోగించుకోవాలని, సమాజంలో పెరిగిపోతున్న క్యాన్సర్ వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్ర త్తలు తదితర అంశాలపై అవగాహన పెంచుకో వాలని ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్ అన్నారు. శనివారం పెద్దపల్లిలోని ఎల్లమ్మ చెరువు వద్ద క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి సమాజంలో వేగంగా విస్తరిస్తుందని, క్యాన్సర్ నియంత్రణకు పాటిం చాల్సిన నియమాలు, మన జీవన శైలిలో రావాల్సిన మార్పులు, తదితర అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, మారుతున్న సాంకేతి కతను వినియోగించు కోవాలని సూచించారు. చిన్నతనం నుంచి మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని ప్రతిరోజు వ్యాయామం చేయాలని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దేశానికి మన వల్ల లాభం లేకపోయినా పర్వాలేదు కానీ నష్టం చేయకూడదని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో తగ్గించాలని, ఎల్లమ్మ చెరువు వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో అందరి వద్ద గూగుల్, అంతర్జాలం అందుబాటులో ఉందని, సాంకేతిక తను వినియోగిస్తూ విద్యార్థి దశ నుంచి మంచి



విషయాలను సమాజంలో జరుగుతున్న అంశాలను తెలుసుకోవాలని, నేషనల్ డిజిటల్ లైబ్రరీ ను ఐఐటీ విద్యార్థులు రూపొందించారని ఇందులో రెండు కోట్ల వరకు పుస్తకాలు ఆన్లైన్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, పిల్లలు మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, పెద్దపల్లి డిసిపి ఎం.చేతన, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి

**- మండల అధ్యక్షుడు గంప వెంకన్న**

**సూర్య గన్నేరువరం**



ఫిబ్రవరి 5వ తేదీ రోజు శ్రీ లక్ష్మి నరసింహ గార్డెన్ అల్గునూర్ లో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ లు హాజరు అవుతున్నారు.కావున ఈ కార్యక్రమానికి గన్నేరువరం మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు, తాజా మాజీ సర్పంచ్ లు, మాజీ ఉప సర్పంచ్ మాజీ వార్డు సభ్యులు, మాజీ రైతు సమితి సభ్యులు, బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు , అయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,యువ నాయకులు, భా ర సా మహిళ విభాగం నాయకులు , మరియు పార్టీ నాయకులు రావాలని ఒక ప్రకటన లో కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు లక్ష్మణ్, సుధాకర్,మొండయ్య, తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు**

**సూర్య, వీణవంక**



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ బిజెపి శ్రేణులకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు పిలుపు నిచ్చారు. బిజెపి గావ్ ఛలో కార్యక్రమంలో భాగంగా శనివారం వీణవంక మండల కేంద్రంలో బీజేపి మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నేతల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సంపత్ రావు మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి పిలుపు మేరకు ఈ నెల 6 తేదీ నుండి 8 వ తేదీ వరకు ప్రతి గ్రామానికి బిజెపి ముఖ్య నాయకుడు ఆ గ్రామానికీ వెళ్లి 24 గంటలు ఉండి గ్రామ సమస్యలను అధ్యయనం చేస్తూ పార్టీ కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి, పార్టీ బలోపేతానికి సలహాలు, సూచనలు చేయాలని సూచించారు. గ్రామంలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తులను కలవడం, వివిధ రంగాలలో నైపుణ్యం గల వ్యక్తులను, యువజన సంఘాల నాయకులను కలిసి నరేంద్ర మోడి సుపరిపాలనతో పాటు అమలు చేసిన పథకాలపై వివరించి, మరోసారి బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, మండల ప్రధాన కార్యదర్శి సదానందం, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్ది మల్లా రెడ్డి, ఎంపీటీసీ స్వామి, సర్పంచ్ విజయ శ్రీనివాస్, వి. రాజు, ఎం. తిరుపతి రెడ్డి, లింగా రెడ్డి, వీరాస్వామి, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, అనిల్, సంతోష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గన్నేరువరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువులు, ఎత్తు చూడడం జరిగింది. ఇందులో భాగంగా ఏసిడిపిఓ అరవింద పిల్లలకు అన్నప్రాసన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంద్రనీల్ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



కిట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్ జన్మదిన వేడుకలు శనివారం కిట్స్ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. మరింత ఉన్నత శిఖరాలకు ఇంద్రనీల్ వెళ్లాలని కోరారు. యువ నేత విద్యారంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. శంకర్, రిజిస్ట్రార్ పి. వెంకటయ్య, ఉద్యోగులు నరేష్, గోపాల్ రెడ్డి, విజేందర్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాల నేరస్తులను గుర్తించుటకు జిల్లా కారాగారంలో తనిఖీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పాన్ ఇండియా ప్రచారంలో భాగంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ జిల్లా కారాగారాన్ని తనిఖీ చేసి 18 నుండి 22 సంవత్సరాల వయస్సు గల విచారణ ఖైదీల యొక్క జనన ధ్రువీకరణ పత్రాలను సేకరించి విచారణ చేశారు. ఇట్టి సందర్భంగా 18 నుండి 22 సంవత్సరాల వయసు గల విచారణ ఖైదీలను బాల్యంలో మంచి నడవడికతో నేరాలకు పాల్పడకుండా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కారాగార సూపరిండెంట్ సమ్మయ్య, జైలర్ శ్రీనివాస్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య హుజురాబాద్,**

ఈనెల నాలుగవ తేదీ ఆదివారం రోజు హుజురాబాద్ పట్టణంలో ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్కో టౌన్ ఎయి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు వివిధ లైన్లో మరమ్మత్తులు ఉన్న ందువల్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం జరుగుతుందని ప్రజలు దీనిని గమనించాలని ఆయన కోరారు

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీకి మెప్మా ఆర్పిల వినతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆర్పి లు శనివారం తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. 2023 జూన్ నుండి సెప్టెంబర్ వరకు నాలుగు వేల చొప్పున 2023 అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇప్పించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ అంశాన్ని ప్రభుత్వం తో చర్చిస్తానని పెండింగ్లో ఉన్న బకాయిలు ఇప్పించేలా కృషి చేస్తాను తెలిపారు.

## జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్



**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపూర్‌లో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర యొక్క పోస్టర్ ను మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా అమ్మవార్లకు కొబ్బరికాయలు కొట్టి పూజలు జరిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ప్రజలకు సమ్మక్క సారక్క జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో , వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి స్థానిక కౌన్సిలర్ పాతకాల రమేష్ సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ , కౌన్సిలర్స్ శ్రీపతి నరేష్ ,గాజుల భాస్కర్ బొద్దుల రవీందర్ ఎంపీపి దొడ్డే మమత తిరుపతి రావు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర శాశ్వత సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో యువకుని ఆత్మహత్య

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో అజీమ్ పాషా (19) చెట్టుకు ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు శుక్రవారం రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లిన యువకుడు. శనివారం శవమైతె లాడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జమ్మికుంట పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మర్లవాడ వద్ద రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటుకు వినతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో గల చొప్పదండి నుండి అర్ణకోండ మధ్యలో వున్న మర్లవాడ యందు 150 కుటుంబాలు వున్నందున రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలని కరీంనగర్ 2డిపో మేనేజర్‌కు 1వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్ వినతి పత్రం సమర్పించారు. ఇక్కడ బస్టాప్ లేనందున స్కూల్ పిల్లలు మహిళలు వృద్ధులు బస్టాప్ కి వెళ్ళాలంటే 2 కిలోమీటర్లు నడిచి వెళ్ళడం ఇబ్బంది అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వినతికి స్పందించి మర్లవాడ వద్ద రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలని కరీంనగర్ లో ఆర్టీసీ డిపో 2 ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం డిపో మేనేజర్ తో ఫోన్ లో మాట్లాడగా మేనేజర్ సానుకూలంగా స్పందించి రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీనికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కొట్టే అశోక్‌తో పాటు మర్లవాడ ప్రజలు కృతజ్ఞత తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మునిగాల చందు గౌడ్, సాంబోజి సునీల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వార్డు సభ్యురాలికి ఘనంగా వీడ్కోలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ పంచాయితీ నుండి కాంగ్రెస్ పార్టీ పక్షాన గెలిచిన 7 వ వార్డు సభ్యురాలు సుకాసి సౌందర్యమ్మ పదవి కాలం పూర్తి కావడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో అదే గ్రామానికి చెందిన పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి తో పాటు సుకాసి యాదగిరి, అడిగొప్పుల సంపత్, అడిగొప్పుల వెంకటేష్, జున్నుతుల మధుకర్ రెడ్డి, ఎలుబాక సదయ్య, కర్ర రాఘవరెడ్డి, మాడ రాజిరెడ్డి, తాళ్లపల్లి తిరుపతి, మాడ ప్రతాపరెడ్డి, చింతల హరీష్ రెడ్డి, వడ్డేపల్లి కొమురయ్య, వడ్డేపల్లి అజయ్, వడ్డేపల్లి మహేష్, మందల అనిల్ రెడ్డి తదితరులు ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ఎస్సారెస్పీ కెనాల్ లో మృతదేహం లభ్యం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సిర్సపల్లి కెనాల్‌లో శనివారం మృతదేహం లభ్యం అయిందని పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం సిర్సపల్లి కెనాల్ లో వ్యక్తి మృతదేహం కనబడడంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయగా మృతుడు కరీంనగర్ పట్టణంలోని విద్యానగర్ కు చెందిన ఆర్. శశిధర్ గౌడ్(40) డ్రైవర్ గా ఆధార్ కార్డు ప్రకారం గుర్తించినట్లు తెలిపారు. కాగా మృతుడు ఆత్మహత్య చేసుకున్నాడా లేక ప్రమాదవశాత్తు పడిపోయాడా అనే విషయం తెలియదని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణా సాయుధ పోరాటంలో సీపీఐ కీలక పాత్ర

## - సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్

సూర్య జగిత్యాల



సోషలిజాన్ని సజీవంగా ఉంచడానికి సీపీఐ నిరంతరం కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి వెన్న సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టగా అందులో భాగంగా జగిత్యాల జిల్లా కార్యాలయంలో శనివారం జగి త్యాల పట్టణ సభ్యత్వ నమోదు కార్యక్రమన్నీ సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సీపీ ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రమజీ వులైన కార్మికులు, రైతు కూలీలు, చిన్న, సన్నకారు రైతులు, అసంఘటిత రంగ కార్మికులు, బీసీ, ఎస్సీ ,ఎస్టీలు యువకులు, విద్యార్థులు, మహిళలు మేధావులు, బుద్ధి జీవులు వినియోగించుకోవా లన్నారు. 1925లో పార్టీ ఆవిర్భవించి భారత స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని సంపూర్ణ స్వరాజ్యమనే నినాదంతో ముందుకు వెళుతున్న సందర్భంలో ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని స్వతంత్రాన్ని సాధించుకునేంతవరకు అలుపెరుగని పోరాటం చేసిందని తెలిపారు. అలాగే తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి దున్నేవాడిదే భూమి అనే నినాదంతో ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిన పార్టీగా సిపిఐ చరిత్రలో నిలిచిందన్నారు. ఈ దేశంలో భూ సంస్కరణలో ముఖ్యపాత్ర వహించిందని అలాగే శ్రామిక వర్గ పార్టీగా శ్రమజీవుల పక్షాన నిలిచి అనేక చట్టాలను రూపొందించే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చిందని అలాగే ఉపాధి హామీ లాంటి చట్టాలు రూపొందించడంలో పార్టీ ఎంతో శ్రమించిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సాధనకు జాతీయ పార్టీగా ముందుగా నిర్ణయం తీసుకుంది సిపిఐ పార్టీ అని సురేష్ గుర్తుచేశారు. ఈ దేశంలో బిజెపి హిందుత్వ పేరుతో హిందూ ధర్మాన్ని సర్వనాశనం చేసే కుట్రలను పసిగట్టిన సిపిఐ పార్టీ వ్యతిరేకంగా హిందూ ధర్మంలోని లౌకికత్వాన్ని కాపాడే విధంగా అన్ని లౌకిక పార్టీలతో కలుపుకొని ముందుకు వెళుతుందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. హిందుత్వకు హిందూ ధర్మానికి మధ్య తేడాను ప్రజలు గమనించాలని సిపిఐ పార్టీ ప్రజలను పదేపదే కోరుతుందని వివరించారు. ఇది నచ్చని బిజెపి హిందుత్వవాదులు సిపిఐ హిందూ ధర్మానికి వ్యతిరేక పార్టీ అని విమర్శించడం వల్ల హిందూ ధర్మాన్ని రోజువారి తమ నిత్యజీవితంలో ప్రాక్టీస్ చేసే కొంతమంది తప్పుగా అర్థం చేసుకుంటున్నారని ప్రజలు హిందుత్వానికి, హిందూ ధర్మానికి మధ్య తేడాను గుర్తించాలన్నారు.సీపీఐ లో సభ్యత్వం తీసుకో వడం ద్వారా అంతరాలు లేని మానవీయ సమాజాన్ని కోరుకోవడమే అవుతుందని చెబుతూ ఇలాంటి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కోరు కంటి శ్రీనివాస్, శ్రీ గాద దేవదాసు, వెన్న మహేష్ ,పోలోజు గణేష్ ,అక్క పెల్లి గంగాధర్ ,మడుపు సురేందర్, కోరుకుంటే జలంధర్, నాగసముద్రపు శివకుమార్ పాల్గొన్నారు.



# సూర్య జగిత్యాల

## ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తా

సూర్య, మెట్ పల్లి టౌన్



ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని శనివారం మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా అధ్యక్షులు ఖుతుబొద్దిన్ పాష ఎమ్మెల్యే సంజయ్ కు వినతి పత్రం అందజేశారు. పట్టణంలో ఉన్నా ఉర్దూ మీడియం పాఠశాల, షాదిఖానా, వెల్లుల్ల రోడ్ లోని ఖబ్రస్థన్, వెంకట్రావుపేట్ లోని ఈద్గా, పట్టణంలోని మసీదులలో అభివృద్ధి పనులు చేపట్టాలని, ముస్లిం మైనార్టీల ఆర్థిక అభివృద్ధి కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేకు అందజేసిన వినతి పత్రంలో కమిటీ సభ్యులు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని, ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడతామని, ముస్లింల ఆర్థిక అభివృద్ధి కోసం సబ్సిడీ రుణాలు అందజేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా షేక్ సాదక్, సాజిద్, జావిద్ నయుం, అజార్, అఫ్రోజ్ రహూఫ్ అలీమ్, యూసుఫ్, తోఫిక్, వాజిద్, మసూద్ అలీ, లాలా,మజీద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సైన్ బోర్డులు ఉర్దూలో వ్రాయాలి

సూర్య, మెట్‌పల్లి



ప్రభుత్వ కార్యాలయ సైన్ బోర్డులను ఉర్దూలో రాయాలని అంజుమాన్ ఇషాత్ ఏ ఉర్దూ అధ్వర్యంలో శనివారం డాక్టర్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి వినతి పత్రం అందజేశారు. మన ప్రాంతీయ మరియు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయ సైన్ బోర్డులను రాష్ట్ర రెండవ అధికారికా బాషా అయినా ఉర్దూలో వ్రాయాలి అని,అలాగె ఉర్దూ సంక్షేమం కోసం అన్నీ విధాల కృషి చేయాలని ఎమ్మెల్యే నీ కోరారు. ఆనంతరం ఎమ్మెల్యే సంజయ్ నీ సత్కరించి, 2024 సవంత్సర డైరీ నీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ఇమత్ ఏ ఉర్దూ అధ్యక్షులు ఎం.ఎ అజీజ్ ,కార్యదర్శి మహముధల్ హాసన్ ఖాస్మి, కోశాధికారి ఎం.డిఇబ్రహీం, ముస్లిం మర్కాజా కమిటీ పట్టన అధ్యక్షులు ఎం. డి కుతుబుద్దిన్ పాషా, అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మెనూ విజయవంతం చేయాలి



సూర్య, మెట్‌పల్లిటౌన్

ఈ నెల16నా కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బందులో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శనివారం పిలుపునిచ్చారు. ఈ సమ్మెనూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల, వ్యతిరేక విధానాలకు నిరసనగా పట్టణంలోని లేబర్ ఆఫీసర్ అనిల్ కదం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం, భవన నిర్మాణ కార్యదర్శి రామిల్ల రాంబాబు, మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.డి ఉస్మాన్ లు సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలని డి ఈ వో కు వినతి

సూర్య జగిత్యాల టౌన్



జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరు కాని 181 మంది ఉపాధ్యాయు లకు జారీ చేసిన షోకాజ్ నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి జగన్మోహన్ రెడ్డికి ఆయన కార్యాలయం లో పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, బోయినపల్లి ఆనందరావు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరిలో జగిత్యాల జిల్లాలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు గైర్హాజరైన 181 మంది ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ జారీ చేసిన షోకాజ్ నోటీసులను జగిత్యాల జిల్లా శాఖ ఖండిస్తు, షోకాజ్ నోటీస్ జారీచేసిన 181 మంది ఉపాధ్యాయులలో కొద్ది మంది శిక్షణ తరగతులకు హాజరైనవారు కూడా ఉన్నారు. అలాగే కొద్దిమంది పరీక్షా విధుల్లో ఉన్న వారు, కొద్దిమంది మెటర్నిటీ లీవులో ఉన్నవారు, కొద్దిమంది అనారోగ్య కారణంగా సెలవు తీసుకున్నవారు కొద్దిమంది అత్యవసర విధుల నిమిత్తం సెలవులో ఉన్నారు. అట్టి ఉపాధ్యాయులు మాత్రమే గైరాజరైనారు. ఏ ఒక్కరూ బాధ్యతా రాహిత్యంతో గైర్హాజరు కాలేదు. కావున జిల్లా విద్యా శాఖ జారీ చేసిన షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని విన్నవించారు

## చెకుముకి టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు



సూర్య ఇబ్రహీంపట్నం

జగిత్యాల పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన డిస్టిక్ లెవెల్ చెకుముకి టాలెంట్ పరీక్షలో ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్ విద్యార్థులు వైష్ణవి హరిణి నచికేత్ తృతీయ స్థానం సాధించినట్టు నిర్వాహలు జిల్లా కన్వీనర్ ఆగయ్య తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి నవీన్ ఉపాధ్యాయులు అభినందించారు.

## మొక్క జొన్న పంటను ఆశిస్తున్న ఎండు తెగులు

సూర్య ఇబ్రహీంపట్నం



ప్రస్తుతం వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల వల్ల యాసంగి మొక్కజొన్న పంటలో ఎండు తెగులు తీవ్రతరమైంది. దీనివల్ల పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉంది కావున రైతులు సకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దీపిక సూచించారు. ఎండు తెగులు నివారణకు గాను కాపర్ ఆక్సి క్లోరైడ్ మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి మొదలు దగ్గర పడేటట్లు పిచికారి చేయాలి అని రైతులకు సూచించారు. ఏఈఓ నరేష్ రైతులు పాల్గొన్నారు

## టియుడబ్ల్యూజె ( ఐజెయూ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా వెల్గటూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నక్క లక్ష్మణ్ నియామకం

సూర్య ఎండపల్లి



వెల్గటూర్ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నక్క లక్ష్మణ్ యాదవ్ టియు డబ్ల్యూజే ఐజెయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా . రాష్ట్ర కమిటీ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నక్క లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, ప్రదీప్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సురేందర్ లకు కృతజ్ఞతలు తెలిపాడు. నక్కలక్ష్మణ్ , నియామకంపై జగిత్యాల జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుక రాజు యాదవ్, యాదవ సంఘం వెల్గటూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు మాచర్ల రాజేందర్ యాదవ్, కూస లక్ష్మణ్ యాదవ్ , యువజన విభాగం అధ్యక్షుడు రాపాక మహేందర్ యాదవ్, ఎండపల్లి మండల యువజన విభాగం అధ్యక్షుడు మేకల సంతోష్ కుమార్ యాదవ్, రాష్ట్ర నాయకులు ఎలుక భగవాన్ యాదవ్, రాజారాం పల్లి మాజీ సర్పంచ్ గెల్లు శేఖర్ యాదవ్, నాయకులు జక్కుల రవికుమార్ యాదవ్, కోట శ్రీశైలం యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్, జల్లెళ్ల కనకయ్య యాదవ్ లు హర్షం వ్యక్తం చేశారు.

## TNGO నూతన క్యాలెండర్ అవిష్కరణ

సూర్య, మెట్‌పల్లి



టి.యన్.జి.ఓ. పట్టణంలోని యూనిట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణనూ శనివారం వెంకటేశ్వర్లు(ఈ.ఈ) నీటి పారుదల శాఖ చే ఆవిష్కరించారూ. ఈ కార్యక్రమంలో టి.యన్.జి.ఓ. పట్టణ యూనిట్ అధ్యక్ష్యులు యం.డిమహమూద్, సెక్రెటరీ శ్రీనివాస్, జిల్లా సహా అధ్యక్షులు వి.అమరేందర్ రెడ్డి, DAO విజయేందర్ మరియు అన్ని శాఖల ఉద్యోగులు పాల్గోన్నారు.

# ఈ నెల 5న జరిగే సమావేశం విజయవంతం చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి**



**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని రాఘవపూర్ రెడ్డి ఫక్షన్ హాల్‌లో ఈ నెల ఫిబ్రవరి 5న జరిగే పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్ , సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,కొప్పుల ఈశ్వర్ హాజరవుతారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజం, గెలుపుని హుందాగా తీసుకోవలసిన అవసరం ఉందని, మేము ఓటమిని హుందాగా తీసుకోవడం జరిగిందని అంతే కాకుండా గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు కూడా అందరిని సమానంగా, పార్టీలక తీతంగా గౌరవించడం జరిగిందన్నారు కానీ ఈ మధ్యకాలంలో కొంతమంది విచ్చలవిడిగా మాట్లాడుతూ, విచ్చలవిడిగా ప్రవర్తించడం జరుగుతుందని, కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని గమనించి వారి ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, మండల పార్టీ అధ్యక్షులు,జిల్లా కో ఆర్డినేటర్ లు,పట్టణాధ్యక్షుడు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధికి సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు

**- మాజీ సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గత ఐదు సంవత్సరాల్లో గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామంలోని ప్రతి ఒక్కరికి మాజీ సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్ద రాతుపల్లి గ్రామపంచాయతీ లో మాజీ సర్పం చి ఓరుగంటి కొమురయ్యగౌడ్, పాలకవర్గాన్ని గ్రామ స్తులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఐదు సంవత్సరాలు పంచాయితీ పాలకవర్గం పదవీకాలం పూర్తి కావడంతో గ్రామ స్తులు మాజీ సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య గౌడ్, పాలకవర్గంతో పాటు గ్రామస్థాయి అధికారులను శాలువాలతో సన్మానించి మెమొం టోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో అత్యంత మెజారిటీ తో గెలిపించిన గ్రామ ప్రజలకు ఐదు సంవ్సరాలపాటు అందుబాటులో ఉండి సేవల ఒదించానన్నారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, సామాజిక మరుగుదొడ్లు, తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామ న్నారు. మూడు కోట్ల పైచిలుకు నిధులతో ఐదు సంవత్సరాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేశామని, గ్రామ అభివృద్ధి కోసం కృషిచేసిన పాలకవర్గానికి , సహకరించిన గ్రామస్తులకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓరుగంటి కొమరయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అల్లం మహేష్, మాజీ సర్పంచ్ శ్రీపతి మొగిలయ్య గౌడ్, నాయకులు రాయమల్లు, పుల్లయ్య, పులి కిషన్ రెడ్డి, శ్రీధర్, శ్రీకాంత్ గ్రామస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు,పాఠశాల కమిటీ సభ్యులకు ఘన సన్మానం




**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వేగోళపు సదానందం అధ్యక్షతన ఆత్మీయ సన్మానం కార్యక్రమం జరిగింది. పదవి కాలం ముగిసిన ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ నగునూరి శ్రీనివాస్,వైస్ చైర్మన్ శిరం చెట్టి కోమలతను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ వేగులపు మల్లయ్య గౌడ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్రిసెంట్ హైస్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్





**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి, పెగడపల్లి గ్రామాలలో గల క్రి సెంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులచే రెడ్డి ఫంక్షన్ హాల్లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. దాదాపుగా 170 రకాల వంటకాలు స్వయంగా తయారు చేసి అబ్బురపరిచారు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై తమ పిల్లల దగ్గర డబ్బులు చెల్లించి విక్రయించారు. వివిధ రకాల వంటకాలను రుచి చూసి చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు.అలాగే క్రిసెంట్ స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులకు రకరకాల ఆటలు ,పాటలు, గేమ్స్, టూరిజం ,అలాగే వంటకాలు ఎలా తయారు చేయాలోనేర్పుతున్నారని విద్యార్థుల యొక్క, తల్లిదండ్రులు క్రిసెంట్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రిసెంట్ అధినేత సయ్యద్ వహజాతుల్లా ఆయాజ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులను అన్ని విధాల నైపుణ్యాలతో అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మర్రి సంగీత మహేందర్, ఆరెల్లి సుజాత రమేష్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, , సొసైటీ వైస్ చైర్మన్ కామిడీ సంధ్యా వెంకటరెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, సదానందం సొసైటీ డైరెక్టర్ ముస్కు శ్రీనివాస్, ముంజాల శ్రీనివాస్, ఆషాడపు సురేష్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నసీర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ,పాల్గొన్నారు.



# అనుమతి లేకుండా మట్టి, ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**- కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహెద్ పాషా.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక ,మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాల్వశ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహెద్ పాషా అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తాహసిల్దార్ జాహెద్ పాషా మాట్లాడుతూ మానేరు, హుస్సేన్ మియా వాగు నుండి కొంతమంది ట్రాక్టర్ యజమానులు ఇసుకను తరలించి గ్రామంలో డంపులు ఏర్పాటుచేసి రాత్రి వేళల్లో లారీల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని అక్రమంగా ఇసుకను తరలిస్తే వాహనాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాగు నుంచి ఇసుక తరలించాలంటే తప్పనిసరిగా అనుమతి పొందాలని ఆయన సూచించారు. అలాగే మండల కేంద్రంలోని పాండవుల గుట్ట నుంచి తెల్లవారుజామున కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే జెసిబి లు ట్రాక్టర్లు సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య పెద్దపల్లి**



లేబర్ కోడ్స్ రద్దు కోసం ఫిబ్రవరి 16న నిర్వహించే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని పిలుపునిస్తూ వాల్ పోస్టర్ ను శనివారం పెద్దపెల్లి పట్టణంలోని శాంతినగర్ లోని సిఐటియు ఆఫీసులో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ మూలంగా ఎనిమిది గంటల పని విధానం పన్నెండు గంటలకు పెరుగుతుందని సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకొని హక్కు లేకుండా చేస్తున్నారని పిఎఫ్ పెన్షన్ తదితర వాటిని తొలగిస్తున్నారని దీనిని వ్యతిరేకిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ లు రద్దు చేయాలని చేపట్టబోయే సమ్మెలో కార్మికులు ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి. జ్యోతి, తాండ్ర అంజయ్య, కె, వేణుగోపాల్,ఎస్, వెంకటస్వామి, ఎండి, కాజా, ప్రవీణ్, కిషోర్, రషీద్, నరేష్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్ లోఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కందుకూరి ఈశ్వర చార్యులు, ప్రధాన కార్యదర్శి కోటగిరి వేణు మాధవ చారి, కోశాధికారి నాగులమల్యాల వీర చారి, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ చార్యులు, స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు కందుకూరి ప్రకాష్ రావు, తదితరు లు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ఎంపీ టికెట్ కు దరఖాస్తు చేసిన శ్యాం సుందర్

**సూర్య - సుల్తానాబాద్**



పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు టికెట్ కేటాయించాలని సుల్తానాబాద్ కు చెందిన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు న్యాతరి శ్యాంసుందర్ శనివారం గాంధీభవన్ లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఎన్ఎస్ యుఐ లో పనిచేసి గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేశానని శ్యాంసుందర్ పేర్కొన్నారు. అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన స్థానికుడైన తనకు పార్లమెంట్ టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో పనిచేస్తున్న తనకు పార్లమెంటు టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. శ్యామసుందర్ వెంట పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ప్రకృతమ్మ ఒడిలో "జంగు మాత" జంగు సైరన్

## నేటి నుండి గిరిజన గ్రామాల్లో జంగు మాత ఉత్సవాలు.

## - జగన్నాథ్ పూర్ లో ఘనంగా ప్రారంభమైన వేడుకలు

**సూర్య, రాయికల్ 1**

కొమ్మ చెక్కితే బొమ్మరా... కొలిచి మొక్కితే అమ్మ రా.. ఆదికే అది పాదురా..కాదంటే ఏది లేదురా..అంటూ ప్రకృతి మాతను ఆరాధ్య దైవంగా పూజించే గిరి పుత్రుల గ్రామంలో జంగు మాత ఉత్సవాల జంగు సైరన్ మ్రోగింది.కర్రలతో చేసిన విగ్రహాలను,రాతి విగ్రహాలను తమ దేవుళ్ళుగా భావించి,పూజించే పండగ రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో శనివారం ప్రారంభ మైంది. పండించిన పంటకు కృతజ్ఞత తెలిపే పండగ జంగు మాత వేడుక ఆదివాసీ తత్వాల్లోని అన్ని పౌరాణిక వ్యక్తులలో అత్యంత గౌరవనీయమైనది కోరికలు తీర్చే దేవత జంగు బాయి దేవత.గోండి క్యాలెండర్ ప్రకారం పవిత్రమైన పూస్ నెలలో మరియు తెలుగు క్యాలెండర్ ప్రకారం పుష్యం మాసంలో జరుగుతుంది ఈ వేడుక. ఈ పండుగ అత్యంత భక్తిశ్రద్ధలతో, అంకితభావంతో, భక్తితో పూజిస్తే దేవత తమ కోర్కెలు తీరుస్తుందని గోండుల ప్రగాఢ విశ్వాసంగా జరుపుకునే సాంప్రదాయ వేడుక ఇది. దేశంలోని గోండు ఆదివాసీలకు, జంగూబాయి తీర్థయాత్ర వారి మతంతో మాత్రమే కాకుండా వారి సామాజిక సాంస్కృతిక గుర్తింపుతో ముడిపడి ఉన్న ఒక ప్రధాన కార్యక్రమం. పెన్ ద దస్రా లేదా దేవ్ కా దసరా లేదా రాజ్ గోండ్స్ రిమోట్ జంగూబాయి గుహ దేవాలయంలో జరుపుకునే దేవతల దసరా పండగ అనేది జంగూబాయి దేవికి, మరియు పెర్సా పెన్ లేదా బడా దేవ్ వంటి ఇతర దేవతలకు పండించిన పంటకు కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమం ఇది. ఈ పండుగ యొక్క ప్రధాన అందం ప్రకృతిని శక్తి దేవతగా ఆరాధించడం, దీనిని 'శక్తి



పీఠం' అని కూడా అంటారు. జనవరి నెలలో సంక్రాంతి పండుగ తర్వాత వార్షిక తీర్థయాత్రలో భాగంగా శ్రీ జంగుబాయి వేడుకలు గ్రామాల్లో మొదలవుతాయి. ఈ వేడుకల్లో భాగంగా శనివారం జగన్నాథ్ పూర్ గ్రామ గిరిజనులు కలిసికట్టుగా సాంప్రదాయ పద్ధతిలో బోర్నపల్లి గోదావరి వద్దకు డబ్బు చప్పులతో బయలుదేరి రాత్రి అంతా గంగామాతకు వారు పూజలు చేసి స్నానాలు ఆచరించి,ఇష్ట దైవంగా కొలిచే జగన్మాత, సోమన్న, భీమన్న, పెద్దయ్య,జై జంగు మాత, జైలింగు,జల్లిదేవర,పెద్ద దేవర,పెర్మా ఫె న్,బీమాల్ పెన్,పాండి కూపర్ లింగు అనే దేవతలకు పూజలు చేసి ఉదయాన్నే గ్రామ శివారులోని ఆలయ వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్తామని గ్రామ పెద్ద,మాజీ సర్పంచ్, పూజారి సిడం భీమ్ తెలిపారు.

**ఐకమత్యంతో కఠోర దీక్షతో చేసే పండుగ ఇది.**

గ్రామంలోని కుటుంబ సభ్యులందరము కలిసికట్టుగా గతించిన తమ పూర్వికులను తలుచుకుంటూ, నియమ నిష్టలతో ఉపవాసం ఉంటూ నెల రోజులపాటు సాంప్రదాయ బద్ధంగా జంగు మాత పండుగ జరుపుకుంటామని గ్రామ గిరిజన నాయకులు మాజీ సర్పంచ్ ఆత్రం బీర్మా, యువజన సంఘ నాయకుడు పరాచ శంకర్ తెలిపారు. నెలరోజులపాటు జరిగే ఈ వేడుకల్లో డప్పు,డోలు,పత్ర వంటి వాయిద్యాల నడుమ, మహిళల సంప్రదాయ నృత్యాలతో పాటు యువకుల గుస్సాడీ నృత్యాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. పాడిపంట పిల్లాపాపలు సుఖ సౌభాగ్యాలతో మంచిగా ఉండాలని ఆకాంక్షిస్తూ జంగుమాతను ఏడాదికి రెండు మార్లు ఫిబ్రవరి,మే నెలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ ఉత్సవాలు కేస్లాపూర్ జాతర ముగిసే వరకు ఉపవాసాలతో జంగు మాతను పూజించడం జరుగుతుందని గిరిజన పెద్దలు పేర్కొన్నారు.

## జమ్మికుంట సిఐ ఆకస్మిక బదిలీ

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట సిఐగా పనిచేస్తున్న బార్పాటి రమేష్ ఆకస్మికంగా బదిలీ అయ్యారు కరీంనగర్ సిపి మహంతికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి హుజురాబాద్ రూరల్ సీఐ కు సంతోష్ కుమార్ కు జమ్మికుంట ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు

## బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ముక్కెర లింబాద్రి

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల మండల బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ముక్కెర లింబాద్రి నియమితులయ్యారు. కోరుట్ల లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ నిమక పత్రాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , చెన్నూరు ఎమ్మెల్యే జి వివేక్ వెంకటస్వామి, కోరుట్ల నియోజవర్గం ఇన్చార్జి జువ్వడి నర్సింగ్రావుచేతుల మీదుగా నియమక పత్రాన్ని ముక్కెర లింబాద్రి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంత రాజం , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవంతంగా జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

**సూర్య జగిత్యాల అర్బన్**



జన విజ్ఞాన వేదిక జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టుకు జిల్లా లోని 13 మండలాల విద్యార్థులు పరీక్షకు హాజరు అయ్యారు. ఇందులో ఇంగ్లీష్ మీడియం విభాగంలో మాడల్ స్కూల్ మల్లాపూర్ విద్యార్థులు ,మొదటి స్థానంలో, తెలుగు మీడియం విభాగం లో ఉన్నత పాఠశాల తారకరామ నగర్ జగిత్యాల విద్యార్థులు మొదటి స్థానం లో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు వీరు ఫిబ్రవరి 9,10,11, తేదీలలో జనగామ జిల్లా కేంద్రం లో జరిగే రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొనే అవకాశం లభించింది,వీరికి పలువురు అభినందనలు తెలిపారు. నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీపాద నరేష్, JVV జిల్లా నాయకులు తులసి ఆగమయ్య, బాస రాములు, ఆడువాల రవి, గుంటుక సురేష్, బడే శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మృతి చెందిన జగిత్యాల వాసికి ప్రవాసీ సంఘం సాటా అండ

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత చేతుల మీదుగా ఆర్థిక సహాయం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సౌదీ అరేబియాలో అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన జగిత్యాల పట్టణానికి చెందిన రఫీయోద్దీన్ కమాల్ అనే ప్రవాసీయుడి కుటుంబానికి సౌదీ అరేబియా తెలుగు అసోసియెషన్ (సాటా) అనే ప్రవాసీ సంఘం అండగా నిలిచింది. కమాల్ కూతురు మరియు భార్యల భవిష్యత్తు గూర్చి అలోచించిన సాటా మహిళ సభ్యురాళ్ళు తమ వంతుగా 1.5 లక్ష రూపాయాలను కుటుంబానికి జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా శనివారం అందించారు. పరాయి దేశంలో కూడ తోటి తెలుగు వారికి అపన్న హస్తం అందించడానికి సాటా ప్రవాసీ సంఘం చేస్తున్న కృషిను ఈ సందర్భంగా అభినందించారు. కుల,మత, ప్రాంతాలకు అతీతంగా ఎడారి దేశంలోని తెలుగు వారందరి సంక్షేమం మరియు సాంస్కృతిక వికాసం కొరకు తమ సంస్థ వీలయినంతగా పని కృషి చేస్తుందని సాటా ప్రతినిధులు వి. మల్లేషన్, ముజ్జమ్మీల్, రంజీత్, అబ్దుల్ రఫీక్, సైమన్ పీటర్ లు ఒక ప్రకటనలో పెర్కోన్నారు. సహాయం చేసిన వారెవరు కూడ తనకు వ్యక్తిగతంగా తెలియదని కానీ మానవతగా ముందుకు వచ్చి ఆదుకున్న సాటా తెలుగు మహిళల సభ్యులందరికి మృతుని భార్య సుమేరా కృతజ్ఞతలు తెలిపింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్యరాయికల్**



రాయికల్ మండలం లోని ఆలూరు గ్రామ ఎంపిటిసి సోమిరెడ్డి సురేందర్ రెడ్డి యొక్క చిన్నాన్న సోమిరెడ్డి మోహన్ రెడ్డి గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి భాస్కరరావు,పిఎసిఎస్ చైర్మన్ దీటి రాజిరెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ గన్నెరాజిరెడ్డి,మాజీ ఎంపీటీసీ లాల్పావుల రాజన్న,బి అర్ ఎస్ నాయకులు మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉద్యోగాలకు ఎంపికైన కిట్స్ విద్యార్థులు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల మెకాని కల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న 20 మంది విద్యార్థులకు ఏజిఐ గ్లాస్పెక్ లిమిటెడ్ కంపెనీ నందు ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ తెలిపారు. శనివారం సమావేశ మందిరంలో పారిశ్రామిక ఉద్యోగాల ఆవశ్యకత గురించి జరిగిన సమావేశంలో ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థి తాను చదివిన, నేర్చుకున్న విషయాల మీద ఉద్యోగం చేయటం ఎంతో ఆనందంగా ఉంటుందని, విద్యార్థి యొక్క అభ్యున్నతికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఉద్యోగంలో చేరిన తర్వాత తల్లిదం డ్రులకు, కళాశాలకు మంచి పేరు తెచ్చే విధంగా ప్రవర్తించాలని అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ లో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వస్తాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరయ్య మాట్లా డుతూ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు పరిశోధన రంగంలో ఎన్నో అవకాశాలు ఉంటాయని అన్నారు. ఉద్యోగంలో చేరిన తర్వాత తాము మ్యానుఫ్యాక్చర్ చేస్తున్న వస్తువులను గమనిస్తూ కొత్త కొత్త పారిశ్రామిక విధానాలను అభివృద్ధి చేసే విధంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్, డీన్, డా. ఎంవి సతీష్ కుమార్, అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ జి. మల్లయ్య, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ మెకానికల్ కో ఆర్డినేటర్ ఎస్. వంశీకృష్ణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ సహాయకుడు బాల భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు టీషర్టుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేటలో స్థానిక డప్పు కళాకారులకు జై భీమ్ నాయకులు కల్వల రమేష్ కుమ్మరి నరేష్ లు శనివారం టీషర్టులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు దాసరి శివ సుద్దాల కుమార్ కుమ్మరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**సూర్య మల్యాల**



పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయులుస్వామి వారిని శనివారం ఎమ్మెల్యే మల్లారెడ్డి దర్శించుకున్నారు ఆయనకు ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 16 ఎంపీలు గెలవాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి గన్ మెన్ ఆయుధంతో ఆలయంలోకి రావడంతో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకేరవిశంకర్ జెడ్పిటిసి రామ్మోహన్ రావు పోతారం సింగల్ విండోచైర్మన్ సాగర్ రావు తదితరులు పాల్గొన్నారు

## డీఏలను వెంటనే ప్రకటించాలి

**- మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**

**సూర్య హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన డీఏలను పార్లమెంటు ఎన్నికల కోడ్ వచ్చేలోగానే ప్రకటించాలని టి సి టిఎన్జీవో ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు శనివారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిఎస్ శాంతి కుమారికి ఉద్యోగుల విషయమై విజ్ఞప్తి చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత 2022 జూలై 2023 జనవరి జూలై నెలల డి ఎ లు బకాయి ఉందని వెంటనే ప్రభుత్వం లేటు చేయకుండా పెండింగ్ లో ఉన్న డి ఎ అన్ని సప్లమెంటరీ బిల్లులు సరెండర్ లీవ్ మెడికల్ బిల్లు జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ ఫైనల్ పేమెంట్ లోను సకలములో వచ్చినట్లు వెంటనే ప్రభుత్వం స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయ ఆర్థిక సమస్యలపై తగు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు .

# నేరాలు తగ్గాలంటే నేరస్తులకు కఠిన శిక్షలు పడాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య - నెల రోజుల్లో 7గురు నిందుతులకు శిక్ష,జరిమానాలు**



**01 సూర్య రాజన్న సిరిసిల్ల.**

సమాజంలో నేరాలు చేసిన వారికి న్యాయస్థానంలో కఠిన శిక్షలు పడ్డప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు శనివారం పద్మనాయక ఫంక్షన్ హాల్లో కేసులపై కన్విక్షన్ రేటు పెంచడానికి జిల్లా పోలీస్ అధికారులు,కోర్ట్ డ్యూటీ అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ నేర నిరోధన, నేర పరిశోధన అనే అంశాలు విధి నిర్వహణలో అత్యంత కీలకమైనవని,ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని అన్నారు. నేరాలు దర్యాప్తు చేసే సందర్భాల్లో అత్యాధునికమైన నూతన టెక్నాలజీ వినియోగంతో, శాస్త్రసాంకేతిక ఆధారా లతో పకడ్బందీగా దర్యాప్తు చేసి సాక్ష్యలను కోర్ట్ లో ప్రవేశ పెట్టినప్పుడే న్యాయస్థానాలు నిందితులు కఠిన శిక్షలు విధిస్తాయని, తద్వారా నేరస్తులు నేరం చేయకూడదనే భయం ఏర్పడుతుందని అన్నారు. పోలీసు దర్యాప్తులో భౌతిక సాక్ష్యంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానం జోడించి న్యాయ స్థానంలో అనుభవజ్ఞులైన ప్రాసిక్యూషన్ అధికారులచే గట్టి వాదనలు వినిపించడంతో నేరాలు రుజువు అవుతున్నట్లు తెలిపారు, ప్రతి వారం కోర్టు మానిటరింగ్ సిస్టం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అవసరమైన దిశానిర్దేశం చేస్తున్నట్లు అడిషనల్ ఎస్పీ వివరించారు. ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, క్షణికావేశంలో చేసిన నేరాలకైనా, శిక్షలు తప్పవని అందరూ గమనిం చాలని సూచించారు. గడిచిన నెల రోజులలో జిలాల్లో 07 కేసుల్లో కోర్టు నిందుతులకి జైలు శిక్షలు, జరిమానలు విధించినట్టు వెల్లడించారు. కేసుల్లో కన్విక్షన్ రేటు పెంచడానికి,నిష్పక్షపాత దర్యాప్తు చేస్తూ నేరస్తులకు శిక్షలు పడేలా చేయడంలో పోలీస్ అధికారులకు, కోర్ట్ డ్యూటీ అధికారులకు నిర్వహించవలసిన విధి విధానాలపై పబ్లిక్ ప్రసిక్యూటర్స్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచరి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు సిరిసిల్ల సబ్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీప్రసాద్, పోక్సో కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. శ్రీనివాస్, పిడిఎం కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్, ఏడిఎం కోర్టు అదన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సతీష్ లతోపాటు,సి.ఐ లు ,ఎస్.ఐ లు,కోర్ట్ డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.






## దత్తాత్రేయ స్వామి గుట్ట పైకి బోటు మంజూరు చేసిన ఎంపీ బండి సంజయ్

**- 11 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాఫీ అందజేత..**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామ దత్తత్రేయ స్వామి దేవాలయం కు వెళ్లడం కొరకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ 11 లక్షలతో బోటును మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాఫీ శనివారం అందజేశారు. దత్తాత్రేయ స్వామి టెంపుల్ కు బోటు ప్రకటించినందుకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి బిజెపి బోయిన్పల్లి మండల పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలుపరు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గ కో -కన్వీనర్ ఉదారి నరసింహా చారి, బిజెపి మండల ఉపాధ్యక్షులు అన్నేమల్ల మోహన్ బాబు, కొండం శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందుల బాలయ్య ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సారంపెల్లి రాజు,బీజేవైఎం మండల అధ్యక్షులు కొనుకటి హరీష్, జనగామ లక్ష్మన్, మైలారం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పదో తరగతిలో 100% ఉత్తీర్ణతే లక్ష్యం

**- జిల్లా విద్యాధికారి ఎ.రమేష్ కుమార్. - జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ విజేతలకు అభినందన**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పదో తరగతిలో 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడి చదవాలని జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ సూచించారు. స్ఫూర్తి మంతుల విజయగాధలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు చదువులో రాణించాలని కోరారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెహ్రూ నగర్‌లో శనివారం నిర్వహించారు. జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించి, నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.. రాష్ట్రస్థాయిలోనూ రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యార్థులు ప్రతిభ చూపాలని ఆయన ఆకాంక్షించారు.



అనంతరం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు.

**-రాష్ట్ర స్థాయిసోషల్ టాలెంట్ టెస్ట్ కి ఎంపికైన విద్యార్థులు వీరే.**

జిల్లా పరిషత్ పాఠశాలు ఇంగ్లీష్ మీడియం విభాగం నుంచి జి.విఘ్నేష్ (లింగన్నపేట), డి. వైష్ణవి (వట్టిమల్ల), డి. శ్యాం చరణ్ ( వెల్జిపూర్) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తెలుగు మీడియం విభాగం నుంచి జి.అజయ్ (మానాల), సాయి శ్రీజ (రాచర్ల తిమ్మాపూర్), ఎ. తేజస్విని (సుద్దాల), బి సంజన (సముద్ర లింగాపూర్) రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. రెసిడెన్షియల్ పాఠశాలల విభాగం నుంచి కె. పర్ణిక, జి. పావని (మోడల్ స్కూల్ రహీంఖాన్ పేట్), ఆర్. వైష్ణవి (మోడల్ స్కూల్ గంభీరావుపేట్) రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్టులో పాల్గొననున్నారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి సీహెచ్. పద్మజ, ప్రధానోపాధ్యాయులు నాగుల భాగ్యరేఖ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ ప్రతినిధి శ్రీరాములు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షుడు రెడ్డి రవి, ప్రధాన కార్యదర్శి కె. రాజ్ కుమార్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజనులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



పోడు భూములు సాగు చేసుకుంటున్న వారిపై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని జై సేవాలాల్ గ్రామస్తులు సిరిసిల్లలో నిరసన వ్యక్తం చేశారు. కోనరావుపేట మండలం జై సేవాలాల్ గ్రామస్తులు శనివారం సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములను సాగు చేసుకోవడానికి ఒకవైపు పట్టా పాస్ బుక్కులు ఇచ్చిందని మరోవైపు గ్రామంలోని 55 మంది పై అక్రమ కేసులు బనాయించిందని వారంతా ఈ రోజు సిరిసిల్ల కోర్టులో హాజరైనట్లు అన్నారు.ప్రభుత్వ భూములను తాము వాడుకోవడం లేదని మాకు కేటాయించిన ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నా భూముల్లోనే సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నామని అలాంటి మాపై అక్రమంగా కేసులు పెట్టడం ఏమైనా చర్య అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులపై పెట్టిన కేసుల్ని ఎత్తివేస్తామని చెప్పి ఇప్పటివరకు ఎత్తివేయలేదని వెంటనే ప్రభుత్వం చొరవ చూపి పోడు భూములపై హక్కు కల్పిస్తూ అక్రమ కేసులు ఎత్తివేయాలని లంబాడి ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే అటువంటి నేరాలను అరికట్టవచ్చని పెద్దపెల్లి సిఐ ఆర్. కృష్ణ అన్నారు. పెద్దపల్లి డిసిపి చేతన ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని ట్రినిటీ డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు సైబర్ నేరాలు, షీ టీం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు ఆన్లైన్ మోసాలపై విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరగాళ్లు మాయమాటలు చెబుతూ బహుమతులు వచ్చాయని లాటరీ తగిలిందని ఆశ చూపుతో సైబర్ నేర్రాలకు పాల్పడుతున్నారని అటువంటి మోసపూరిత ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుకుంటూ తల్లిదండ్రుల కలలు సహకారం చేయాలని సూచించారు. మహిళలను ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీ టీం సభ్యులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, బి.మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## గావ్ చలో (పల్లెకు పోదాం) అభియాన్ వర్క్ షాప్

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం రోజున మండల అధ్యక్షులు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 04 నుండి 11 వరకు గావ్ చలో పల్లెకు పోదాం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి ప్రవాసి కార్యకర్తలు వెళ్లి అక్కడనే ఉండి కార్యకర్తలతో కలిసి సంఘ్ పరివార్ కార్యకర్తలను కలవాలని, ధార్మిక ప్రదేశాలను సందర్శించాలని, కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వివరించాలని ఆ రోజు అక్కడే నిద్రించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మచ్చ బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి పరుశరామ్, బండి తిరుపతి, మునిగంటి సతయ్య, గడ్డం సుమిత్ రెడ్డి, చిగురు సంజీవ్, అటికం రామచంద్రం, గంగధార తిరుపతి, బుర్ర రవి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను సహించం

**సూర్య ముస్తాబాద్**



గద్దర్ ఒక గొప్ప కవి,గాయకుడు, తనఆట పాట ద్వారా తెలంగాణ సమాజాన్ని మెలుకొలిపిన మహా గొప్ప కవి,మేధావి, గద్దర్ యొక్క ప్రతిభను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పుట్టిన రోజును గద్దర్ అవార్డ్ గా ప్రకటిస్తామని నిర్ణయం తీసుకుంటే,యాంటీ జర్నలిజం శ్రీదర్ చేసిన వాక్యాలపై ముస్తాబాద్ మండల అంబేద్కర్ సంఘము తరపున శ్రీదర్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అంతే కాకుండా కొంత మంది మండల కేంద్రములో కులాలను, మాతాలను రెచ్చగొడుతున్నారు.ఇలాంటి తప్పుడు ఆలోచనలను మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.గద్దర్ కు దక్కిన అవార్డుకు, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ముస్తాబాద్ మండల అంబేద్కర్ సంఘము తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమములో కాంపెల్లి శ్రీనివాస్,పెద్దిగారి శ్రీనివాస్,చాకలి రమేష్, భుమారజు, పాల్గొన్నారు.

# పదవుల కోసం కాదు.... ప్రజల సమస్యలపై పోరాడే పార్టీ

## -పార్టీ ఓడిన ప్రజల గుండెల్లో కేసీఆర్.... -కాంగ్రెస్ పార్టీపై ప్రజల అసహనం

## -బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య, హుజురాబాద్:**

బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అని, ప్రజల సమస్యలపై పోరాడటం తప్ప పదవుల కోసం ఆరాటం లేదని రాష్ట్ర ప్రణాళిక బోర్డు సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం హుజురా బాద్ లోని సాయి రూప గార్డెన్ లో కృతజ్ఞత సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నామని, తెలంగాణ ఉద్యమం సమయంలో కూడా ఒకడే కేసీఆర్ ఉద్యమాన్ని మొదలు పెట్టాడని, దాని తర్వాత కోట్ల మంది ఆయన వెంట నడిచారని అన్నారు. రాజకీయంలో గెలుపు ఓటములు సహజమని, బిఆర్ఎస్ పార్టీ రాజకీయంగా ఓడిపోయినప్పటికీ కేసీఆర్ మాత్రం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలకు నోచుకోని హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, గెలిచి రెండు నెలలు కాకముందే కాంగ్రెస్ పార్టీ విధానాలతో ప్రజలు విసిగిపోతున్నారని, ఆ పార్టీపై ప్రజలంతా అసహనంగా ఉన్నారని ఆయన అన్నారు. ఓటమి తర్వాత కేసిఆర్ ప్రణాళిక బద్ధంగా పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేలా చర్యలు చేపడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఉద్యమ సమయంలోనే అనగదొక్కాలని చూసిన పార్టీలు తెలంగాణలో కనుమరుగయ్యాయని, కాంగ్రెస్ ఎన్ని



కుట్రలు చేసిన బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజల నుంచి దూరం చేయలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పదవులను తృణపాయంగా వదిలేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని, పార్లమెంట్ లో ఇద్దరం ఎంపీలం ఉండి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో 7778 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యేదని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు నిర్మాణం చేసి పదేళ్ళలో 26,000ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరిగిందని, దేశంలోనే వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. గత ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు 50వేల మెజారిటీ ఇచ్చారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీ ఇచ్చి ఆశీర్వదించాలని అన్నారు.

**ఎవరు అధైర్య పడొద్దు.... మళ్లీ మన ప్రభుత్వమే**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి....**

హుజురాబాద్ నియోజకవర్గంలో మెజారిటీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ సమస్య వచ్చిన స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని ఎవరు అధైర్యపడవద్దని, త్వరలోనే తిరిగి మన పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలకడ పై పూర్తి విశ్వాసం లేదని ఆయన మాటల్లోనే అర్థమవుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిస్థాయిలో విఫలమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోతారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ సమిష్టిగా కృషి చేసి బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో అన్ని పార్లమెంట్ స్థానాలు గెలిచేలా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, టూరిజం డెవలప్ మెంట్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, జమ్మికుంట చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, నియోజకవర్గంలోని ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

## -ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**సూర్య వేములవాడ**

కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సైనికుల పనిచేసి వచ్చే లోక్సభ ఎన్నికల్లో సత్తా చాటాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణం మహాలింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు,రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ కష్టపడి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగస్వామ్యం కావాలని అన్నారు. గత ఎన్నికల్లో తన గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని చూశానని అందర్నీ కడుపులో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. ప్రజల ఆశీర్వాదాలవల్ల మన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని,ఎన్నికల ప్రచారం సమయంలో మనం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. సమస్యల పరిష్కారానికి మనందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గ నుండి అత్యధిక మెజారిటీ ఇద్దాం అని, ఏ ఎన్నిక జరిగిన అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ముందుకు పోదాం అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో పాటు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం అన్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన విటీడీఏ సమావేశం నిర్వహించినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడారం వెళ్లే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేపట్టండి

## -ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు ఏటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సూచించారు. ఈ మేరకు శనివారం ఇక్కడి ఆర్టీసీ బస్టాండ్ సందర్శించిన ఆయన, మేడారం వెళ్లే భక్తుల కోసం ఏర్పాటుచేసిన తాత్కాలిక బస్ షెల్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేకంగా 120 బస్సులను ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని, అలాగే స్థానికంగా ఉన్న గోలివాడ సమ్మక్క-సారలమ్మ జాతరకు 12 బస్సులను నడిపించడం జరుగుతుందని అధికారులు తెలుపడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అవసరం మేరకు బస్సుల సంఖ్యను పెంచుకోవాలని, వనదేవతలను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకునేందుకు వెళ్లే భక్తులకు ఏటువంటి అసౌకర్యాలు జరుగుకుండా చూడాలని అక్కడే ఉన్న ఆర్టీసీ అధికారులను కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలో భాగంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. బస్టాండ్ పరిసరాలతో పాటు జాతర ప్రాంగణంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం తో పాటు పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# టీ-హబ్ కు ఉత్తమ అవార్డు దక్కడం హర్షణీయం

## -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఉత్తమ, పారదర్శకమైన సేవలు అందించినందుకు గానూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ దయాగ్నోస్టిక్ హబ్ రాష్ట్రంలోనే ఉత్తమ సేవల విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం హర్షణీయమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. 2023 సంవత్సరంలో మొత్తం 79,365 మంది రోగులకు 2,54,410 వైద్య పరీక్షలు చేసినందుకు గానూ ఉత్తమ సేవల విభాగంలో రాజన్న సిరిసిల్ల టీ హబ్ ప్రథమ స్థానం పొందగా జనవరి 26 వ తేదీన టీ హబ్ కో- ఆర్డినేటర్ రాంప్రసాద్ మెమోంటో స్వీకరించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల టీ హబ్ సిబ్బంది శనివారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు.ల టీ హబ్ కు రాష్ట్రంలోనే ప్రథమ స్థానం దక్కడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో సిబ్బంది విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా.సంతోష్, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.మురళీధర్ రావు, వైద్యులు డా.మనీష్, డా.విమల, డా.శ్వేత, డా.క్రాంతి రేఖ, కో ఆర్డినేటర్ రాంప్రసాద్, సిబ్బంది హారిక, జనార్ధన్, సత్యనారాయణ, శ్వేత, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఆరాధనోత్సవాలు

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు శనివారం ముగిశాయి. చివరి రోజు పలువురు కళాకారులు తమ ప్రదర్శనతో భక్తులను ఆకట్టుకున్నారు. ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న కళాకారులకు ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్ పండిత సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. త్యాగ రాజ ఆరాధనోత్సవాలను నెదరలాండ్స్ నుంచి సుసాన్ సమాధానీ అనే భక్తురాలు తిలకించేందుకు వచ్చారు.



## సమోసా.... ఛాయ్ తాగుతూ...

# సందడి చేసిన నాయకులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఓ హెూటల్ లో సమోసా తిని.... ఛాయ్ తాగుతూ ప్రజలతో కలిసి మాటామంతి మాట్లాడుతూ నాయకులు సందడి చేశారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో కృతజ్ఞతా సభ కు హాజరై కరీంనగర్ కు వెళ్తున్న మాజీ ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ హుజురాబాద్, కరీంనగర్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్ లు ఇతర నాయకులతో కలిసి హెూటల్ లో అందరితో కలిసి టీ తాగుతూ సందడి చేశారు. అక్కడున్న ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ఈవీఎం ల మొదటి దశ తనిఖీ ఈనెల 5 నుండి ప్రారంభం

## - 8 వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురణ. - ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

## - ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల మొదటి స్థాయి తనిఖీ ఈనెల 5వ తేదీ నుండి చేపట్టను న్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితా తయారీ, సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని సర్దాపూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ యార్డ్ లోని గొడౌన్ లో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల మొదటి స్థాయి తనిఖీపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ నెల 5వ తేదీ నుంచి ఈవీఎమ్ ల మొదటి స్థాయి తనిఖీ ప్రారంభం కానుందని కలెక్టర్ తెలిపారు. ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఆయా పార్టీల నాయకుల సమక్షంలో మాక్



పోలింగ్ నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈవీఎమ్ ల మొదటి స్థాయి తనిఖీ లో రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. జనవరి ఒకటి 2024 నాటికి 18 ఏండ్లు నిండి ఓటరు గా నమోదు కానీ వారు ఎవరైనా ఉంటే ఓటరుగా నమోదు చేయించాలన్నారు. సరైన ఓటరు జాబితా తయారీకి ప్రతీ రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. డబుల్, చనిపోయిన వారి ఓటు హక్కు జాబితాలో లేకుండా తయారు చేస్తామని వివరించారు. ఓటరు జాబితా తయారీ అనేది నిరంతర ప్రక్రియ అని, ఎప్పటికప్పుడు దానిని తప్పులు లేకుండా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ ఎస్ ఆర్-2024 తుది ఓటరు జాబితా ఫిబ్రవరి 8 వ తేదీన ప్రకటించ బడుతుందని వెల్లడించారు. సంబంధిత కాపీలను నియోజ వర్గాల వారిగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందిస్తామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈవీఎం మరియు వీవీపాట్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించటం కోసం సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం తోపాటు ఆర్డీవో కార్యాలయాలలో ఈవీఎం అవగాహన ప్రదర్శన కేంద్రం ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమి, ఆర్డీఓలు ఆనంద్ కుమార్, మధుసూదన్, సిరిసిల్ల తహశీల్దార్ ఎండీ షఫీ మోహియొద్దిన్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పదేళ్ళలో బీఆర్ఎస్ సర్కారు 160083 ప్రభుత్వ ఉద్యోగాలు

## - కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

## - బీఆర్ఎస్ సర్కారు 7వేల స్టాఫ్ నర్సు ఉద్యోగాలకు పరీక్ష నిర్వహణ

**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**

గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో 1. 60083 ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన 60083 మంది ఉద్యోగులకు రెండు నెలలుగా జీతాలు ఇచ్చారో లేదో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం సమాధానం చెప్పాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.చొప్పదండి నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం గంగాధర మండల కేంద్రంలో జరుగగా మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి 7వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్షలు నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పడం విడ్డూరంగా ఉందని,వీటితో పాటు గతంలో 40వేల ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, కోర్టుల్లో కేసుల ద్వారా నియామకాలు జరుగలేదన్నారు. మరో 32వేల ఖాళీలను కూడా గుర్తించడం జరిగిందన్నారు.కాంగ్రెస్ సర్కారుకు దమ్ముంటే ఫిబ్రవరి నెలాఖరు వరకు ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీల వివరాలను గుర్తించి 2లక్షల ఉద్యోగ ఖాళీలకు సంబంధించిన నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్



చేశారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిదీలో గత ఐదేళ్ల కాలంలో ఎంపీ బండి సంజయ్ నయాపైసా అభివృద్ధి చేయలేదని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని...బీఆర్ఎస్ కార్యకర్తలు అందరూ పట్టుదలతో పని చేయాలన్నారు.

# "టాస్" జిల్లా సమన్వయకర్తగా చెట్ పెల్లి స్వప్న



**సూర్య జగిత్యాల**

తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ హైద్రాబాద్ జగిత్యాల జిల్లా సమన్వయ కర్తగా చెట్ పెల్లి స్వప్న నియమితులయ్యారు. జగిత్యాల లోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో మైక్రో బయాలోజీ విభాగాదిపతిగా పనిచేస్తున్న స్వప్నను జగిత్యాల సమన్వయకర్తగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్, జోనల్ కోఆర్డినేటర్ విఠల్ నియమిస్తూ శనివారం నియామక పత్రాన్ని అందించారు. చెట్ పెల్లి స్వప్న నియామకం పట్ల గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీలత, వివిధ విభాగాదిపతులు జ్యోతి, మశ్రత్ బుతోల్, సమతలతోపాటు కొక్కుల రాజేష్, సుధాకర్, మనోహర్, శశి, శ్రీరామ్, విజ్ఞాన్, శమంత్ అభినందించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన భూపతిపూర్ విద్యార్థి

**సూర్య,రాయికల్**



జగిత్యాల లలో శనివారం జరిగిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పోటీలలో రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి కట్ట వికాస్ జిల్లా స్థాయి లో ద్వితీయ బహుమతి సాధించాడు.మండల స్థాయి లో వాసాల మణిదీప్, మనోస్మిత ప్రథమ,ద్వితీయ బహుమతులు సాధించారని ప్రధానోపాధ్యురాలు రమణి,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దాసరి రామస్వామి తెలిపారు.ఈ కార్యక్రమం లో సాంఘిక ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రత%శీ%గపాణి రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, హనుమాన్ రెడ్డి 400మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రామస్వామి, విద్యార్థులు వికాస్, మాణిదీప్, మనోస్మిత, లను మండల పరిషత్ ఉపాధ్యక్షులు యాచామనేని మహేశ్వర్ రావు, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,తాజా మాజీ ఎస్ఎంసీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్,భాజపా మండల అధ్యక్షులు అన్నవేణి వేణు,గుర్రం మహేందర్ గౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు. కాగా ఈనెల 10 న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి కి కట్ట వికాస్ ఎంపిక అయినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# రాజనర్సు కళా బృందంచే సాంస్కృతిక కార్యక్రమం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జనగామ రాజనర్సు కళా బృందంచే పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలు, ఆడపిల్లలని పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్ధం బేటి బచావో బేటి పడావో అని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాల పైన అవగాహన కల్పించి, యువత పెడతోవ పట్టకుండా సన్మార్గంలో నడవాలని, నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో, అనారోగ్యాలతో చాలా మంది మరణాల పాలవుతున్నారని, తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని, నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని, తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు అమలవుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి పి ఆర్ ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కళాకారులు ఈదునూరి పద్మ, కొండ్ర వెంకటేశ్వర్లు, ఇల్లందుల మల్లేష్, జిన్న రమ, సలేంద్ర, రాజన్న, దీకొండ శ్రావణ్, కన్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను శనివారం స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చిన్నతనంలో ఇదే పాఠశాలలో చదువుకోవడం జరిగిందని, ఇప్పుడు ఇదే పాఠశాలకు ఎమ్మెల్యే హోదాలో రావడం సంతోషంగా.. ఆనందంగా ఉందని అన్నారు. తను చదువుకున్న ఇట్టి పాఠశాలకు సంబంధించి నూతన భవనాలను నిర్మించి, అన్ని వసతులతో ఆదర్శవంతమైన పాఠశాల గా తీర్చిదిద్దుతానని టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చాను. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించి, మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వపరంగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విద్యార్థులకు అన్ని వసతులతో పాటు పౌష్టిక ఆహారం అందేలా చూస్తామని విద్యార్థులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. అలాగే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జెన్-కో పవర్ ప్రాజెక్టు విస్తరణ పనులు త్వరలో ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

# ఈనెల 5 నుండి ఈవీఎం, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్

## - అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఫిబ్రవరి5 నుండి ఈవీఎం, వివిప్యాట్ ల మొదటి స్థాయి తనిఖీ (ఎఫ్ఎల్‌సి )నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఉన్న ఈవీఎం, వివి ప్యాట్స్ భద్రపరచు గదులను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పర్యవేక్షించడం జరగింది. అనంతరం ఆయన మాట్లాడుతు కరీంనగర్, మానకొండూర్, చొప్పదండిల ఈవీఎంలను, వి వి ప్యాట్స్‌లను వేర్ హౌజ్‌లకు మార్చుడం జరుగుతుందని అన్నారు. ఈనెల 5 నుంచి ఈవీఎం మరియు వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవల్ చెకింగ్ ను కలెక్టరేట్లో ఉన్న వేర్ హౌస్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్ బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిజెపి పార్టీ ప్రతినిధి బండ రమణ రెడ్డి తెలుగుదేశం పార్టీ ప్రతినిది కళ్యాడపు ఆగయ్య, తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జడ్జి ప్రియాంక

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని మున్సిఫ్ కోర్టు జడ్జి జీఎస్ఎల్ ప్రియాంక శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. , రోగుల వివరాలు, వైద్యుల డ్యూటీ పట్టికను తనిఖీ చేసి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జడ్జి ప్రియాంక మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రు పై నమ్మకం ఏర్పడేలా వైద్యులు రోగులకు వైద్యం అందించాలని, ప్రజలు ప్రభుత్వం హాస్పిటల్ పై అపనమ్మకం విడనాడి ప్రభుత్వం ఆసుపత్రులను సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.

# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కిట్స్ రిజిస్టర్ ప్రొఫెసర్ వి. రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని సాధించాలంటే నిరంతరం అధ్యయనమే ప్రధానమని, ఏకాగ్రతతో చదవాలని, అవసరం ఉన్నంత వరకే సెల్ ఫోన్ వాడాలని అన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడానికి పిల్లలు కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కిట్స్ ప్రొఫెసర్, హెచ్ఓడి సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ హనుమకుమార్, అధ్యాపకులు ఎల్.బి మల్లేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకెళ్తా

**సూర్య, మెట్ పల్లి టౌన్**

కోరుట్ల నియోజకవర్గంలోని చెన్నూరు వరకు వెళ్లే బైపాస్ రోడ్డు రైతుల భూములు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే గడ్డం వివేక్ శనివారము పట్టణంలోని వీఆర్ఎమ్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినా బైపాస్ రోడ్ల భూములపై రైతులతో ఇష్టగోస్తి కార్యక్రమంలో అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వివేక్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వడి నర్సింగారావు మరియు ఉన్నత అధికారులు రైతులతో ఇష్టగోస్తే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు వారి భూములు కోల్పోతున్న వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నత అధికారులతో ఏ విధంగా ఈ సర్వే చేశారో, రైతులనూ ముందుగా అడిగి తెలుసుకున్నారు. అలాగె జువ్వడి నర్సింగరావు మాట్లాడుతూ నేను గత ఎలక్షన్లో మాట ఇచ్చిన ప్రకారం రైతులనూ ఉన్నత అధికారులతో మరియు జిల్లా ముఖ్య నాయకులతో,ఎమ్మెల్సీ మరియు చెన్నూరు ఎమ్మెల్యే లతో ముఖాముఖి పెట్టిస్తనని అలాగే రైతులు తో మాట్లాడిస్తానని వారితో సమావేశం ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చాను, ఇచ్చినా మాటా ప్రకారం ఈరోజు ముఖా ముఖి కార్యక్రమం ఎర్పాటు చేశానని అన్నారు. అలగే రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గడ్డం వివేక్ మాట్లాడుతూ సర్వే చేసిన అధికారులనూ అడిగి తెలుసుకున్నానని, మరో మారు ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, సర్వేను అధికారుల మధ్య సమన్వయంగా చర్చలు జరిపి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఇంతకూ క్రితం రైతులు మాట్లాడాలని సంపూర్ణంగా విన్నానని అన్నారు.



వీటిని అన్నింటినీ అవగాహనతో రైతులకు న్యాయం జరిగే విధంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి ,మాజీ జెడ్పిటిసి జలపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, మహిళ నాయకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు రైతులు పాల్గొన్నారు.

# మద్దుట్లలో ఉచితంగాపశువుల వైద్య శిబిరం



**సూర్య మల్యాల**

మండలంలోని మద్దుట్ల గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ పరిధిలోని పాడి రైతులు ఉచితంగా పశువు వైద్య శిబిరంలోని జాతీయ సేవ పథకంలో భాగంగా నిర్వహించిన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పివి నరసింహారావు తెలంగాణ పశు వైద్య కళాశాల కోరుట్ల అసోసియేట్ తకలపల్లి మధుసూదన్ రావు తెలిపారు.. పశు వైద్య పశుసంవర్ధక శాఖ జగిత్యాల జిల్లా వారి సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరాలలో పశు వులకు మెడిసిన్ చికిత్సలను శాస్త్ర చికిత్సలను గర్భకోష చికిత్సలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృత్రిమ గర్భధారణ గర్భకోష వైద్యులు పశువుల పశువుల దాన అవగాహన ఖనిజ లవణ మిశ్రమాలు పంపిణీ పరాన్న జీవ సంహారాల పంపిణీ వంటి వాటిపై రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల వెటర్నరీ కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ శ్రీదేవి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ రాజేశ్వరి డాక్టర్ అనిత మరియు పశువైద్యాధికారి డాక్టర్ రాజకుమార్ డాక్టర్ సాగర్ పాల్గొన్నారు నూకపల్లి సింగల్ విండో చైర్మన్ బోయినిపెల్లి మధుసూదన్ రావు వైస్ ఎంపీపీ పోతాని రవి డైరీ ప్రెసిడెంట్ చిట్టం భూమయ్య కారాబార్ బి పవన్ రావ్ గ్రామ ప్రజలు రైతులు తదితరులుపాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం ఆవిర్భావ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం ఆవిర్భావ వేడుకలు రామగిరి మండల కార్యాలయంలో శనివారం నాడు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తద్వారా స్వామి తమ జిల్లా కార్యవర్గంతో కలిసి కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి మాట్లాడుతూ ప్రతి కార్మికుడు సంఘం బలోపేతానికి సహకరించాలన్నారు.నాయకులు కార్మికుల సమస్యలకు తెలుసుకొని పరిష్కరించి వారికి చేయూతనందించాలన్నాడు.కార్మికులందరూ తనను ప్రోత్సహించి ముందుకు నడిపించిన ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు, జనరల్ సెక్రెటరీ బైరి శంకర్, కోశాధికారి ఎస్కే షరీఫ్, సెక్రటరీ కుమ్మం లక్ష్మీనారాయణ, పల్లెర్ల మల్లేశం, ఇటికాల సుధాకర్ ,శంకర్, శీను ,పెద్దపల్లి మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్, కుక్క మల్లేష్, కార్మికులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

**- ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సమ్మె కరపత్రాన్ని రైల్వే హమాలీల ఆధ్వర్యంలో కరీంనగర్ లోని రైల్వే స్టేషన్ వద్ద కరపత్రం విడుదల చేయడం జరిగింది.అనంతరం రైల్వే స్టేషన్ మేనేజర్ రవీందర్ కి (సమ్మె నోటీస్ )వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె జరుగుతుందనిఈ సమ్మెలో రైల్వే హమాలీల పాత్ర కీలకమైందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైల్వే హమాలీ సంఘం అధ్యక్షులు కాశెట్టి లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి గాండ్ల రమేష్ ఉపాధ్యక్షులు దాసరి ప్రభాకర్ ఏఐటియుసి నగర కార్యదర్శి జంగా శంకర్, కార్యవర్గ సభ్యులు కాసెట్టి శీను, తంగెళ్ల రాజు, గాండ్ల శ్రీను,పి పవన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయం, శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని శ్రీ కోదండ రామాలయం, శ్రీ షిరిడి సాయిబాబా మందిరం జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా వనమ రామచంద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గంట వెంకటరమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా కాటం సత్యం, తిప్పర్తి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముప్పిడి రవీందర్, సహాయ కార్యదర్శిగా కొరుకొప్పుల తులసి రామ్, ట్రెజరర్ గా ఎలిశెట్టి విశ్వేశ్వర్ ని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ సలహాదారులుగా ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సిహెచ్ వెంకటరమణ, ఆరెల్లి దేవక్క, తోట చంద్రయ్య, కె.వి అనిల్ కుమార్, చిందం మహేష్, కొప్పుల గణపతి, కొట్టే సందీప్, తీగల స్వప్న, దర్ముల సంపత్ మరియు రామగిరి మండలంలోని సర్పంచులు ఎన్నుకోవడం జరిగింది.

# కాంగ్రెస్ నుంచి ఎంపీ టికెట్ ఆశిస్తున్న ఐఎంఏ అధ్యక్షులు దామెర

**సూర్య-గోదావరిఖని:**



లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్దపల్లి పార్లమెంట్ ఎంపి టికెట్ కోసం ఇక్కడి ప్రముఖ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ దామెర అనిల్ కుమార్ శనివారం హైదరాబాదులోని గాంధీభవన్ లో దరఖాస్తు చేసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలోనే కాకుండా మంచిర్యాల జిల్లా ప్రజలకు వైద్యుడిగా దామెర అనిల్ కుమార్ సుపరచితులు. అంతేకాకుండా మంచి పేరున్న వ్యక్తిగా, సౌమ్యుడిగా, సీనియర్ వైద్యులుగా పేరు గడించిన ఆయనతో పాటు ఆయన సతీమణి డాక్టర్ విజయభారతి కూడా 20 ఏళ్లుగా గైనకాలజిస్ట్ గా వైద్య సేవలు అందిస్తున్నారు. ఇదిలా ఉండగా వైద్యరంగంలో రాణిస్తున్న దామెర అనిల్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కలిపిస్తే పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలతో పాటు, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలోని డాక్టర్ల అందరం కలిసి కచ్చితంగా గెలిపించుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు కు, రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కు ఐఎంఏ వైద్యులు తెలిపారు.

# దత్తాత్రేయ స్వామి టెంపుల్ కు బోటు కోసం

**- ప్రొసీడింగ్ అందించిన ఎంపి బండి సంజయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామ దత్తత్రేయ స్వామి దేవాలయంకు వెళ్లడం కొరకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ 11 లక్షలతో బోటును మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ ను శనివారం అందజేశారు. దత్తాత్రేయ స్వామి టెంపుల్ కు బోటు ప్రకటించినందుకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి బిజెపి బోయిన్పల్లి మండల పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలుపరు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గ కో -కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ఉపాధ్యక్షులు అన్నేమల్ల మోహన్ బాబు, కొండం శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందుల బాలయ్య ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సారంపెల్లి రాజు,బీజేవైఎం మండల అధ్యక్షులు కొనుకటి హరీష్, జనగామ లక్ష్మాన్, మైలారం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రకృతి వైద్యం ఆక్యుపంక్చర్ హెల్త్ కేర్ సెంటర్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



లైన్స్ క్లబ్ సెంటినరీ కాలని అధ్వర్యంలో డైరెక్టర్ డాక్టర్ శరణ్య కి చెందిన ప్రకృతి వైద్య ఆక్యుపంక్చర్ హెల్త్ కేర్ సెంటర్ క్యాలెండర్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైద్యం అనేది జీవన విధానం అని, ప్రాచీన కాలంలో మనిషి జీవితం ప్రకృతి తో మమేకమై ఉండేది కానీ ప్రస్తుతం కాలంలో ప్రకృతి విధ్వంసం అవడం వల్ల మానవ జీవితం ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రకృతి వైద్యం (నేచురోపతి) అనేది శరీరంలో అంతర్లీనంగా ఉండే, స్వస్థతను కలిగించే ఒక శక్తి యొక్క ఉనికిని గుర్తించి చేసే చికిత్స విధానం అని, ప్రకృతి వైద్యం మరియు అక్యుపంచర్ చికిత్స ద్వారా అతి తక్కువ ఖర్చుతో మందులు, ఆపరేషన్ అవసరం లేకుండా నడుము,వెన్నుముక, మెడ మరియు సయాటికా వంటి దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మరియు ఇలాంటి గొప్ప వైద్యాన్ని సింగరేణి ప్రాంతంలో అందిస్తున్నందుకు డాక్టర్ శరణ్య ను అభినందిస్తూ రాబోయే రోజుల్లో ప్రకృతి వైద్యాన్ని మరింత విస్తరించి సామాన్యులకు అందుబాటులో ఉండేలా తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్కురీ శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ గంట పద్మ, సింగరేణి లైజర్ ఆఫీసర్ గడ్డం గడ్డం శ్రావణ్ కుమార్,లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ ,సివిల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బెల్లం శ్రీనివాస్, మేకల మారుతి, కళాధర్ రెడ్డి,తీగల శ్రీధర్, దోంతుల సురేష్, కల్వచర్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కోలిపాక సారయ్య, తదితరులు పాల్గొన్నారు.